క్లుప్తంగా

19వ వార్డులో నేతల ప్రచారం



నరసరావుపేట: స్థానిక 19వ వార్డు రామిరెడ్డిపేట, అరండల్‌పేటల్లో వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియచేసే కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ఎంపీ.పార్లమెంటుకు పోటీచేస్తున్న డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బత్తుల రవి, చంద్రశేఖర్, బ్రహ్మరెడ్డి, పాల్గొన్నారు.

సాహిత్య పురస్కారం అందుకున్న రాకేష్



నరసరావుపేట ఈస్ట్: కన్నడ సాహిత్య పరిషత్ సౌజన్యంతో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కన్నడ–తెలుగు కవితా గోష్ఠిలో పట్టణానికి చెందిన సాహితీవేత్త గుండాల రాకేష్ కన్నడ–తెలుగు సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి రాకేష్ చేస్తున్న కృషికిగాను పురస్కారాన్ని అందించారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కన్నడ రచయిత పి.వి.ప్రదీప్ కుమార్, బహుభాషా రచయిత్రి జ్యోశ్యుల ప్రభాశాస్త్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు రాకేష్ తెలిపారు. ద్విభాష జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో రాకేష్ పురస్కారం అందుకోవటం పట్ల పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు కేజీఆర్ విద్యార్థులు



నరసరావుపేట ఈస్ట్: అమెచ్యూర్ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్–23 రెజ్లింగ్ (కుస్తీ) పోటీలలో కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాల విద్యార్థులకు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.వి.నాగిరెడ్డి మంగళవారం తెలిపారు. పోటీలలో తమ విద్యార్థులు ఎం.మహేష్ ప్రథమస్థానం సాధించి బంగారు పతకం పొందటంతో పాటు రాంచీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిథ్యం వహిస్తాడని వివరించారు. మరో విద్యార్థి ఆర్.వీరాంజనేయులు కాంస్య పతకం సాధించారని తెలిపారు. విద్యార్థులను కళాశాల కార్యదర్శి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ నాగిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.వెంకటశివ, పీడీ ఎం.విసీల్, అధ్యాపకులు అభినందించారు.

ట్రై సైకిళ్ల పంపిణీ



నరసరావుపేట ఈస్ట్: శ్రీకల్పవల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులు ఇరువురికి ట్రైసైకిళ్లు, 40 మంది చిరువ్యాపారులకు ధర్మకోల్ ఐస్ బాక్స్‌లను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇనుమెళ్ల గ్రామానికి చెందిన కావూరి నాగరోజా, పట్టణానికి చెందిన నక్క సాంబయ్యకు ట్రైసైకిళ్లు అందచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వెలంపల్లి కేశవరావు, శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు, వేమా వెంకటేశ్వరావు, జొన్నలగడ్డ నాగరాజేశ్వరి, దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కొత్తలైన్ల ఏర్పాటుతో సమస్యకు పరిష్కారం

- వినుకొండలో దశాబ్దాల విద్యుత్ కష్టాలకు తెర
- వైఎస్సార్ సీపీ హయాంలోనే నాటి సమస్యలపై దృష్టి
- ఎమ్మెల్యే బొల్లా చొరవతో దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారం

టీడీపీ ఏర్పరచిన కారుచీకట్లను పారదోలింది వైఎస్సార్ సీపీ పాలనే. ఏళ్ల తరబడి లైట్లు కూడా వెలగలేని ఇళ్లకు పూర్తిస్థాయిలో ఇవాళ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించింది కూడా జగనన్న సుపరిపాలనలోనే. వినుకొండ పట్టణంలో దశాబ్దాల విద్యుత్ సమస్యకు చరమగీతం పాడింది ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలోనే..

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలో దశాబ్దాల నుంచి నెలకొన్న విద్యుత్ సమస్యలు శరవేగంగా పరిష్కారమౌతుండటంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చొరవతో విద్యుత్ సమస్యలు చాలా వరకు పరిష్కరించారు. ముఖ్యంగా లోఓల్టేజీ సమస్యలు, ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, వేలాడుతున్న విద్యుత్ వైర్లు, పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఇనుప స్తంభాలు తొలగించడం వంటి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

పట్టణంలో లోఓల్టేజీ సమస్యకు చెక్

వినుకొండ పట్టణంలో లోఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఏకంగా 40 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు, వేలాడుతున్న విద్యుత్ వైర్లు, ఇతర ప్రాంతాలల్లో సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించారు. తిమ్మాయపాలెం రోడ్డులో రోడ్డుపైనే విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో విద్యుత్ స్తంభాలను వెనుకకు జరిపి మారుస్తున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరిశ్రమలకు మెరుగైన విద్యుత్

పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో సుమారు 20కి పైగా మిల్లులు, ఇతర పరిశ్రమలు ఉన్నాయి. అయితే వినుకొండ పట్టణంలో ఉన్నప్పటికీ పరిశ్రమలకు సంబంధించిన 3 ఫేస్ విద్యుత్ వైర్లు రైల్వే ట్రాక్ క్రింద నుంచి రావల్సి ఉండటంతో పాటు విద్యుత్ వైర్లు కాలిపోయి విద్యుత్ సరఫరా రాక అంతరాయం కల్గింది. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరిస్తూ గత ప్రభుత్వం హయాంలో ఏనుగు పాలెం సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేశారు. దీంతో రూరల్ ఫీడర్ పరిధిలో తరచూ సాంకేతిక సమస్యలు రావటం చిన్నగాలికి విద్యుత్ సరఫరా నిలచి పోతుండటంతో అటు పారిశ్రామల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ప్రభుత్వం మారగానే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చొరవతో రైల్వే ట్రాక్ క్రింద నుంచి ఏకంగా రెండు లైన్లు ఏర్పాటు చేసి వినుకొండ టౌన్ నుంచి మెరుగైన విద్యుత్ అందించారు. దీంతో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యను ఆయన పరిష్కరించారు. దీంతో ప్రజలు, పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వం పనితీరుపై ప్రశంశలు కురిపించారు.

ఇదిగో..మార్పు



నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసింది ఇలా..



నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మరు

ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం



వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణంలో ఏళ్ల తరబడి పట్టి పీడిస్తున్న విద్యుత్ సమస్యలు పరిష్కరించడం మామూలు విషయం కాదు. మేం వినుకొండలో ఉంటున్నప్పటికీ వినుకొండ రూరల్ మండలం నుంచి విద్యుత్ సరఫరా జరిగేది. స్థానిక ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు చొరవతో వినుకొండలో విద్యుత్ సమస్యలు చాలావరకు పరిష్కారమయ్యాయి.

–మూటాసత్యం, అంబేద్కర్ నగర్

పథకాలు కొనసాగాలంటే జగనన్న అధికారంలో ఉండాలి



యడ్లపాడు: మండల కేంద్రమైన యడ్లపాడులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతోంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను పట్టుకుని, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. ఇవే సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగాలంటే, మరింత అభివృద్ధి రాష్ట్రంలో జరగాలంటే జగనన్న మరోమారు ఆశీర్వదించాలని కోరుతున్నారు. తమ పవిత్రమైన ఓట్లను నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా శంకర్, ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్, ఎంపీటీసీ సభ్యుడు కీర్తి అరుణ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యక్షేశ్వ రెడ్డి, పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి విజయ్ కుమార్, గ్రామపార్టీ కన్వీనర్ ఉరంగి నాగమల్లేశ్వరరావు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ముస్లిం పక్షపాతి సీఎం వైఎస్ జగన్

- మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని
- వైఎస్సార్ సీపీ మద్దతుగా ఎన్నికల ప్రచారం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ముస్లిం నాయకులు

చిలకలూరిపేట: దేశంలో ముస్లింల సంక్షేమం కోసం కృషి చేసింది ఇద్దరే ఇద్దరని... వారిలో ఒకరు మహనేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి కాగా, మరొకరు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. పట్టణంలోని 20వ వార్డు పరిధిలో వైఎస్సార్ సీపీ ముస్లిం నాయకులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌లకు మద్దతుగా మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ సీపీ పాలనలో ముస్లింలకు జరిగిన మేలు వివరించే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లతో వారి అభ్యున్నతికి మహనేత డాక్టర్ వైఎస్సార్ బాటలు వేశారని చెప్పారు. కాగా సీఎం జగన్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మొదలు మంత్రి, ఎమ్మెల్యే వంటి పదవులతో పాటు నగరపాలక సంస్థల మేయర్లుగా, మున్సిపల్ చైర్మన్లుగా ఇంకా ఎన్నో నామినేటెడ్ పదవులకు అవకాశం కల్పించారని చెప్పారు. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టాక హజ్ యాత్రకు కేంద్ర ప్రభుత్వం రూ. 14.50 కోట్లు చెల్లించకపోతే ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి ముస్లింలు హజ్‌యాత్రకు వెళ్లేలా సహకారం అందించిందని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు పాలించినా చిలకలూరిపేట పట్టణంలో తొలిసారిగా ముస్లింలకు మున్సిపల్ చైర్మన్ పదవి తనకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమే అవకాశం కల్పించిందన్నారు. అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాలతో ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల పక్షపాతి అని కొనియాడారు. అలాంటి జగనన్న ప్రభుత్వానికి ముస్లిం ప్రజానీకం పూర్తి సహాయ సహకారాలు అందించి మరోమారు వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని చెప్పారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుకు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని తెలిపారు.

కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ బషీర్ మేస్త్రి, పార్టీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు ఆర్‌కే బాజి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గాలిబ్‌షా, పార్టీ కార్యదర్శి షేక్ ఖలీల్, వార్డు ఇన్‌చార్జి పఠాన్ చిన షబ్బీర్, నాయకులు షేక్ జిలాని, సయ్యద్ మునీర్, షేక్ వసీమ్, షేక్ దరియావలి, షేక్ మస్తాన్, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

యడ్లపాడు: భార్య విడాకులు తీసుకుని వెళ్లిందన్న మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోట పంచాయతీ సంతపేట గ్రామానికి చెందిన బోరుగడ్డ జోజప్ప, మరియమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. తల్లిదండ్రులు పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే అనారోగ్యంతో మృతి చెందడంతో బంధువుల ఇంటిలో పెరిగి పెద్దయ్యారు. వీరిలో పెద్దవాడైన నవీన్ (28)కు మూడేళ్ల కిందట ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గొట్టిపాడు గ్రామానికి చెందిన అనూషతో వివాహమైంది. దంపతుల మధ్య చిన్నపాటి వివాదాలు గొడవలకు దారితీసి పెద్దల వరకు వెళ్లి విడిపోయారు. భార్య వెళ్లినప్పటి నుంచి మద్యంకు బానిసై మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో గతనెల 29వ తేదిన ఇంటివద్దనే మద్యంలో ఎలుకల పెస్టును కలుపుకుని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. నవీన్ సోదరుడు రవీంద్ర ఫిర్యాదు మేరకు ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీలోనే ముస్లిం రిజర్వేషన్లకు భద్రత

నాదెండ్ల ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జానీబాషా



చిరుమామిళ్లలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు

నాదెండ్ల: పేదరికం, వెనుకబాటుతనంతో సతమతమౌతున్న ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రిజర్వేషన్లకు భద్రత లభిస్తుందని మండల ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జానీబాషా చెప్పారు. చిరుమామిళ్ల గ్రామంలో మంగళవారం వైఎస్సార్ సీపీ ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కల్పించిన 4 శాతం రిజర్వేషన్లతో ముస్లిం సమాజం విద్య, ఉద్యోగ రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. బీజేపీ అనుబంధ టీడీపీ కూటమితో రిజర్వేషన్లతో పాటూ ముస్లిం హక్కులకు సైతం భంగం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా ప్రకటిస్తున్నా, టీడీపీ, జనసేన నాయకులు నోరెత్తకుండా, ఖండించకపోవటం వారి వైఖరిని చెప్పకనే చెబుతున్నదన్నారు. గత టీడీపీ పాలనలో ముస్లింలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకుండా దారుణంగా మోసగించారన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు కోటిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ సుభాని, ఇమాంబాషా, షేక్ అల్లీముల్లా, మీరావలి, షేక్ బుజ్జి, దాదాసాహెబ్, ఖాదర్‌మొహిద్దీన్, రహమాన్, షేక్ జిలానీ, అహ్మద్‌రఫీ పాల్గొన్నారు.

ఒకటవ నంబరుపై ఓటేసి మద్దతు పలకండి

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను కోరిన ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్

నరసరావుపేట: చిలకలూరిపేట నియోజకవర్గం గణపవరం జిల్లా ప్రాథమిక పాఠశాలలో ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనేవారందరూ హాజరై వైఎస్సార్‌సీపీ పార్లమెంటుగా పోటీచేస్తున్న తనకు ఒకటవ నంబరుపై ఓటేసి మద్దతు పలకాలని ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈనెల ఐదున జరిగిన పొరపాటు వలన ఆరోజు పోలైన ఓట్లను ఇన్వాలిడ్‌గా గుర్తించారన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఎల్. శివశంకర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రీపోలింగ్‌లో ఓటును తిరిగి ఉపయోగించుకునే అవకాశం కల్పించారన్నారు. తప్పనిసరిగా పోలింగ్‌కు హాజరై ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేయాలని ప్రార్థించారు.

మూడోరోజు ప్రశాంతంగా పోస్టల్‌బ్యాలెట్

- 5వ తేదీ ఎన్నికల్లో తప్పిదాలతో 8,9 తేదీల్లో రీపోలింగ్
- నేడు హోం ఓటింగ్‌లో ఓటు వేయనున్న 159 మంది



గణపవరంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో ఆర్వో నారదమునితో మాట్లాడుతున్న కలెక్టర్



గణపవరంలో పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్ శ్రీహరి ప్రతాప్‌షాహి

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మూడో రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. మొత్తం చిలకలూరిపేట నియోజకవర్గంలో 2816 మంది ఓటర్లుండగా, 450 మంది ఇతర జిల్లాలకు చెందిన ఓటర్లున్నారు. తొలిరోజు 1219 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, రెండో రోజు 691 మంది, మూడో రోజు మంగళవారం 240 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరో 63 మంది ఫారం–12 దరఖాస్తు అందజేసి నేరుగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 5 గంటల సమయానికి 2213 ఓట్లు పోలైనట్లు అధికారులు వెల్లడించారు. బుధ, గురు వారాల్లో హోం ఓటింగ్ నిర్వహించనున్నారు. ఇందులో 159 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

పోలింగ్ కేంద్రం సందర్శన

ఈ నెల 5న జరిగిన పోలింగ్ ప్రక్రియలో లోపాలున్నట్లు గుర్తించటంతో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆదివారం జరిగిన పోలింగ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రక్రియ ఓటింగ్ సజావుగా సాగింది. ఎంపీ అభ్యర్థి ఓటింగ్ బ్యాలెట్ పత్రం తారుమారవటంతో తిరిగి ఈ నెల 8,9 తేదీల్లో రీపోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అయితే కలెక్టర్ శివశంకర్ ఆర్వో నారదముని, ఏఈఆర్వోలతో సిబ్బందితో మాట్లాడారు.

పోలింగ్ కేంద్రంలో వెళ్లిన కలెక్టర్ పీవో, ఏపీవోలతో ఆయన మాట్లాడారు. ఈ నెల 5న జరిగిన పోలింగ్‌లో రెండు బ్యాలెట్ పత్రాలకు కౌంటర్ ఫైల్ ఉండాలన్న సంగతి తెలియదా, మీ సర్వీసులో ఎన్నో ఎన్నికలు నిర్వహించిన అనుభవం ఉంది కదా అని ప్రశ్నించారు. ఆతర్వాత కొద్దిసేపటికి ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్రీహరి ప్రతాప్ షాహీ పరిశీలించారు.

450 ఇతర జిల్లాల బ్యాలెట్ పత్రాలపై అనుమానాలు చిలకలూరిపేట నియోజకవర్గంలో 2816 బ్యాలెట్ ఓటర్లున్నారు. ఇందులో 450 మంది ఇతర జిల్లాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరికి అధికారులు బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన బ్యాలెట్ పత్రాల్లో పొరపాటు పడిన ఎంపీ బ్యాలెట్ పత్రం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఫారం–12కు సంబంధించిన ఓటర్లకు నేరుగా 63 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీనిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ సెంటర్‌ను కూడా బుధవారం నుంచి గణపవరం జెడ్పీ హైస్కూలులోనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల పొరపాటుకు కారణమైన ఎన్నికల డీటీగా విధులు నిర్వహిస్తున్న అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవటంపై ఇతర అధికారుల్లో చర్చనీయాంశమైంది.

రొంపిచర్లలో ఈదురు గాలులు

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు వీచాయి. అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొద్దిపాటి వర్షపు జల్లులు పడ్డాయి. ఒక్కసారిగా ఆకాశం మేఘావృత మై చల్లని వాతావరణం నెలకొనడంతో గ్రీష్మ తాపానికి తల్లడిల్లుతున్న మండల ప్రజలకు ఉపశమనం కలిగింది.

అండగా నిల్చిన హోంగార్డులు అభినందనీయులు

- మృతి చెందిన ముగ్గురు హోంగార్డు కుటుంబ సభ్యులకు రూ.15 లక్షలు సహాయం
- పోలీసు కార్యాలయంలో సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్



చెక్కులు అందజేస్తున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

నరసరావుపేట: అనారోగ్యంతో మృతిచెందిన హోంగార్డుల కుటుంబాలకు తోటి సహోద్యోగులు ఒక్క రోజు వేతనం చొప్పున ముగ్గురికి మూడు రోజుల వేతనాన్ని అందించిన జిల్లా హోంగార్డులు అభినందనీయులని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అనారోగ్యంతో పాటు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున రూ.15 లక్షల చెక్కులు అందజేశారు. స్థానిక ఫైర్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గతేడాది జూలై నాల్గవ తేదీన వై.మాధవరావు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. అతని భార్య లక్ష్మీప్రసన్నకు చెక్కు అందజేశారు. వినుకొండ టౌన్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గతేడాది ఆగస్టు 19న రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన డి.కోదానయ్య కుమారుడు మస్తాన్ వలికి చెక్కు అందజేశారు. హోంగార్డు ఆర్ఐ ఎస్.కృష్ణ పాల్గొన్నారు.

రొంపిచర్లలో వైఎస్సార్ సీపీ ప్రచారం విస్తృతం



రొంపిచర్లలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్ సీపీ ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాచవరం, నల్లగార్లపాడు, రొంపిచర్ల, సంతగుడిపాడు, వి.రెడ్డిపాలెం, కర్లకుంట తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు మోడల్స్ ఈవీఎంలను ఓటర్లకు చూపిస్తూ ఓటు వేసే విధానాన్ని తెలియపరుస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, పడాల రమణారెడ్డి, కల్లి వెంకటరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డితో పాటు పలువురు గ్రామ నాయకులు పాల్గొనగా కర్లకుంట గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపీపీ మంగమ్మ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

క్లుప్తంగా

19వ వార్డులో ప్రచారం



నరసరావుపేట: స్థానిక 19వ వార్డు రామిరెడ్డిపేట, అరండల్‌పేటల్లో వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియచేసే కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ఎంపీ,పార్లమెంటుకు పోటీచేస్తున్న డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బత్తుల రవి, చంద్రశేఖర్, బ్రహ్మారెడ్డి, పాల్గొన్నారు.

సాహిత్య పురస్కారం అందుకున్న రాకేష్



నరసరావుపేట ఈస్ట్: కన్నడ సాహిత్య పరిషత్ సౌజన్యంతో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కన్నడ-తెలుగు కవితా గోష్ఠిలో పట్టణానికి చెందిన సాహితీవేత్త గుండాల రాకేష్ కన్నడ-తెలుగు సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు సాహిత్యాభివృద్ధికి రాకేష్ చేస్తున్న కృషికిగాను పురస్కారాన్ని అందించారు. శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, కన్నడ రచయిత పి.వి.ప్రదీప్ కుమార్, బహుభాషా రచయిత్రి జ్యోత్స్నల ప్రభాశాస్త్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు రాకేష్ తెలిపారు. ద్విభాష జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో రాకేష్ పురస్కారం అందుకోవటం పట్ల పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు కేబీఆర్ విద్యార్థులు



నరసరావుపేట ఈస్ట్: అమెచ్యూర్ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-23 రెజ్లింగ్ (కుస్తీ) పోటీలలో కాసు బ్రహ్మానందరెడ్డి కళాశాల విద్యార్థులకు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.వి.నాగిరెడ్డి మంగళవారం తెలిపారు. పోటీలలో తమ విద్యార్థులు ఎం.మహేష్ ప్రథమస్థానం సాధించి బంగారు పతకం పొందటంతో పాటు రాంచీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడని వివరించారు. మరో విద్యార్థి ఆర్.వీరాంజనేయులు కాంస్య పతకం సాధించాడని తెలిపారు. విద్యార్థులను కళాశాల కార్యదర్శి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ నాగిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.వెంకటశివ, పీడీ ఎం. వినీల్, అధ్యాపకులు అభినందించారు.

ట్రై సైకిళ్ల పంపిణీ



నరసరావుపేట ఈస్ట్: శ్రీకల్పవల్లి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులు ఇరువురికి ట్రై సైకిళ్లు, 40 మంది చిరువ్యాపారులకు ధర్మకోల్ ఐస్ బాక్స్‌లను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇసుమెళ్ల గ్రామానికి చెందిన కావూరి నాగరోజా, పట్టణానికి చెందిన నక్క సాంబయ్యకు ట్రైసైకిళ్లు అందచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ వెలంపల్లి కేశవరావు, శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు, వేమా వెంకటేశ్వరావు, జొన్నలగడ్డ నాగరాజేశ్వరి, దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

- జగనన్న హయాంలో వినియోగంలోకి వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ వైద్యశాల
- ఆస్పత్రిలో అన్ని విభాగాలు ఏర్పాటు
- ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కృషితో వేలాది మందికి ఉచిత వైద్యసేవలు
- రోజుకు 1000 మంది వరకు ఓపీలు
- నెలకు 300కు పైగా ప్రసవాలు

పేదల నాడి తెలిసిన వాడు పరిపాలకుడిగా వస్తే ఆ ఫలితాలు ఎలా ఉంటాయో ప్రత్యక్ష నిదర్శనం నరసరావుపేటలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలే. రెక్కల కష్టంతో బతికేవాడికి ఏదైనా ఖరీదైన రోగం వస్తే ఇవాళ ఈ ఆస్పత్రే అక్కున చేర్చుకుని కార్పొరేట్ తరహాలో వైద్యసేవలు అందించి స్వస్థత చేకూరుస్తోంది. వైఎస్సార్ సీపీ హయాంలో.. జగనన్న సుపరిపాలనలో.. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో ఈ వైద్యశాల అందుబాటులోకి వచ్చిన విషయాన్ని ఇవాళ్టికీ అందరూ గర్వంగా చెప్పుకుంటారు.



కలెక్టరేట్ సమీపంలో పనిచేస్తున్న 200 పడకల వైఎస్సార్ జిల్లా ప్రభుత్వ వైద్యశాల

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషితో వినియోగంలోకి వచ్చిన 200 పడకల వైఎస్సార్ ప్రభుత్వ జిల్లా వైద్యశాల నూతన పల్నాడు జిల్లాకే తలమానికంగా మారింది. కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈ వైద్యశాలలో రోజుకు సుమారుగా 1000 మంది నుంచి 1100 మంది జిల్లాకు చెందిన పేదవారికి కార్పొరేట్ వైద్యసేవలు ఉచితంగా పొందుతున్నారు. కరోనా సమయంలో సుమారు 5 వేల మందికి వైద్యసేవలు అందజేసి రికార్డు సృష్టించింది. 2013లో కేంద్ర ప్రభుత్వ నాబార్డు సంస్థ పల్నాటి ప్రాంత వాసులకోసం 200 పడకల ఏరియా వైద్యశాల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసింది. దీనికి కావల్సిన స్థలాన్ని ఎస్ఎస్పీ ప్రాంతంలో అప్పటి మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి కేటాయింప చేశారు. ఆ తర్వాత వచ్చిన టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభమై రూ.15 కోట్ల నాబార్డు నిధులతో మూడంతస్తుల భవనాన్ని నిర్మించి వైద్యశాల పనిచేసేందుకు కావల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకుండానే ప్రారంభించి దిగిపోయారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే వినియోగంలోకి..

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి ప్రాధాన్యతనివ్వటంతో.. ఒక డాక్టర్‌గా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆ హాస్పిటల్‌ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు వైద్యశాఖ మంత్రి ఆళ్ల నానిని పిలిపించి భవనాన్ని చూపించారు. ఆయన మౌలిక వసతుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం చే రూ.3.5 కోట్లు నిధులను మంజూరు చేయించారు. వాటితో హాస్పిటల్‌లో రోగులు కింది అంతస్తు నుంచి పైకి వెళ్లేందుకు లిఫ్ట్, ర్యాంప్, 200 బెడ్లు, ఆక్సిజన్ ఏర్పాట్లు, హాస్పిటల్ చుట్టూ ప్రహరీ, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, తాగునీటి వసతి, పైన వాటర్ ట్యాంకులు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసిన అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావుచే ప్రారంభించటంతో రోగులకు సేవలు మొదలయ్యాయి.

కరోనా రోగులకు ప్రాణదాయని!

ప్రపంచ వ్యాప్తంగా కరోనా వ్యాధి ప్రబలి జిల్లాకు కూడా వ్యాపించటంతో రోగుల వైద్యసేవల కోసం హాస్పిటల్‌ను వినియోగించారు. 1.5 టన్నుల సామర్థ్యంగల ఆక్సిజన్ ప్లాంటు ఏర్పాటుచేసి ఒకేసారి 150 మంది పేషంట్లకు కావల్సిన ప్రాణవాయువు ఇచ్చే సౌకర్యం ఏర్పాటు చేశారు. ఒకటవ ఫేజ్, రెండో ఫేజ్ కరోనా వ్యాప్తి సమయంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కృషితో సుమారు 5వేల మందికి ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లు ప్రాణం పోశారు.

పూర్తిస్థాయిలో డాక్టర్లు, నర్సింగ్ విభాగం ఏర్పాటు

పల్నాడురోడ్డులో ఉన్న పాత 100 పడకల వైద్యశాలలోని చిల్డ్రన్ విభాగం మినహాయించి మిగతా విభాగాలన్నింటినీ ఈ హాస్పిటల్‌కు షిఫ్ట్ చేశారు. ప్రస్తుతం హాస్పిటల్‌లో 220 మంది ఇన్‌పేషంట్లుగా వైద్యసేవలు పొందుతున్నారు. ఒక రేడియాలజీ విభాగం తప్పించి మిగతా అన్ని విభాగాలు మెడిసిన్, సర్జరీ, గైనిక్, పీడియాట్రిక్, ఆర్థో, అనస్తీషియా, ఈఎన్‌టీ, ఆప్తమాలజీ, డెర్మిటాలజీ, డెంటల్ విభాగాలు పని చేస్తున్నాయి. 15 మంది స్పెషలిస్టు డాక్టర్లు, మరో 35 మంది సాధారణ డాక్టర్లతో కలిపి 120 మంది నర్సులు, రోగులకు సహాయపడే సిబ్బంది సేవలు అందజేస్తున్నారు.

గుండె రోగులకు మెరుగైన సేవలు

హాస్పిటల్‌కు గుండెనొప్పితో వచ్చే పేషెంట్లకు ఉచితంగా రూ.40 వేలు విలువైన టెనెక్టిక్ ప్లేస్ ఇంజక్షన్ చేస్తున్నారు. ఇప్పటివరకు తొమ్మిది మందికి ఆ ఇంజక్షన్ చేసి వారి ప్రాణాలు కాపాడారు. ప్రతి నెలా 300కు పైగా గర్భవతులకు ప్రసవాలు చేస్తున్నారు. పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం ఉచితంగా ఉందజేస్తున్నారు.

దాతల సహకారం అద్భుతం

వైద్యశాలలో రోగులకు వైద్యసేవలు అందజేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కృషితో దాతల సహకారం కూడా అందజేశారు. అమెరికాలో ఎన్‌ఆర్‌ఐగా ఉన్న మండలంలోని ఉప్పలపాడుకు చెంది డాక్టర్ సాగిరెడ్డి బాబురెడ్డి రూ.40 లక్షల వ్యయమయ్యే డయాలసిస్ రోగులకు కావాల్సిన మెషీన్‌లను ఏర్పాటు చేశారు. రెండు అనస్తీషియా ప్లాంట్‌లు ఏర్పాటు చేశారు.

రోటరీక్లబ్, సీమాంధ్ర డ్రగ్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి కేపీ రంగారావు రూ.5 లక్షల విరాళంతో హాస్పిటల్‌కు కావల్సిన ఫర్నీచర్ ఏర్పాటు చేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి కార్పస్ ఫండ్‌తో రూ.60 లక్షల విలువైన నియోనాటల్, ఐఎన్‌టీ మైక్రోస్కోపిక్ సర్జరీ మెషీన్ ఏర్పాటు చేశారు. మొత్తం జగనన్న హయాంలో ఆరంభమైన ఈ ఆస్పత్రిలో పేదలకు విశేషమైన సేవలు అందటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మార్చి 15న వైద్యశాలలో ఏర్పాటుచేసిన డెంటల్ చికిత్స పరికరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్



వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు

ఇదిగో..మార్పు

వైద్యసేవలు బాగున్నాయి



నా భర్త ఎలక్ట్రీషియన్. నేను గర్భవతిగా హాస్పిటల్‌లో చేరడంతో సుఖ ప్రసవం చేశారు. నేను, నా బాబు ఆరోగ్యంగా ఉన్నాం. డాక్టర్లు, నర్సుల సేవలు చాలా బాగున్నాయి.

-బి.మాధురి, బాలింత, జాలకల్లు

పైసా ఖర్చు లేకుండా కంటి ఆపరేషన్



నాకు కళ్లు కన్పించకపోవటంతో ఈ హాస్పిటల్‌లో కుడికంటికి పైసా తీసుకోకుండా ఉచితంగా శుక్లం ఆపరేషన్ చేశారు. చూపు బాగుంది. ఉచితంగా మందులు అందజేశారు.

-బైలడుగు నాసరమ్మ, కొండ్రముట్ల, ఈపూరు మండలం

జగనన్నకు మరో అవకాశం ఇచ్చేందుకు ఓటర్లు సిద్ధం

- ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- మండలంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల సుడిగాలి పర్యటన
- 12 గ్రామాల్లో విస్తృత ప్రచారం



దొండపాడులో ప్రచారంలో భారీగా హాజరైన మహిళలు, గ్రామస్తులు

నరసరావుపేట రూరల్: జగనన్నను మరోసారి సీఎంగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మండలంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు సుడిగాలి పర్యటన నిర్వహించారు. దొండపాడు, కేసానుపల్లి, ఎస్ఆర్‌కెటీ కాలనీ, యల్లమంద, కొండకావూరు, చినతురకపాలెం, చింతలపాలెం, గొనెపూడి, గురవాయపాలెం, కొండకావూరు, యక్కలవారిపాలెం, ఇక్కుర్రు, పాలపాడు గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దొండపాడులో మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. గ్రామంలోని ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేసానుపల్లిలో క్రేన్‌సాయంతో భారీ గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు, యువకులు జగనన్న పాటలకు డాన్సులు చేస్తూ సందడి చేశారు. గ్రామానికి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకర్గాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఘనవిజయం సాధించబోతున్నారని అర్థమవుతుందన్నారు. నరసరావుపేటలో డాక్టర్ గోపిరెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. మంచి చేసే ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. మోసాల బాబును తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు నాలుగురోజులు మాత్రమే మిగిలి ఉందని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి ఓటువేసి సంక్షేమ పాలనకు మద్దతు తెలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజల నుంచి వస్తున్న స్పందన దీనిని స్పష్టం చేస్తుందన్నారు. ఎల్లో మీడియాతో కలిసి దుష్ప్రచారం చేసి టీడీపీ అధికారంలోకి రావాలని చూస్తుందని విమర్శించారు.

దాడుల ద్వారా నియోజకవర్గంలో భయానక వాతావరణం కల్పించేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. అరవిందబాబు అబద్దాల బాబు అని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ పేరం రాజనందరెడ్డి, డాక్టర్ నవులూరి క్రాంతి కుమార్‌రెడ్డి, డాక్టర్ వివేకానందరెడ్డి, జెడ్పీటీసీ పి.చిట్టిబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

విషప్రచారం చేసే ప్రతిపక్షాలను ఓడించండి

నరసరావుపేట: పట్టణంలోని 11వ వార్డు శివారు గాంధీ నగర్ (గ్యాస్ గూడెం ఏరియా)లో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితరెడ్డి గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ గత ఐదేళ్లకాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ఓటర్లకు వివరించారు. పార్టీపై విష ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలను ఓడించి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిల వెంటే ఉన్నారన్నారు.

వైద్య వృత్తిని విడనాడి ప్రజాసేవకే అంకితమయ్యారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు అండగా ఉన్నారన్నారు. కూటమిగా ఏర్పడిన పార్టీలు ఈ ఎన్నికలతో కూలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సానికొమ్ము రమణారెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, కొమ్మసాని కమలాకర రెడ్డి, పెద్దిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.



గ్యాస్‌గూడెం ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ సుష్మితా రెడ్డి

రొంపిచర్లలో వైఎస్సార్ సీపీ ప్రచారం విస్తృతం

రొంపిచర్ల: మండలంలో వైఎస్సార్ సీపీ ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాచవరం, నల్లగార్లపాడు, రొంపిచర్ల, సంతగుడిపాడు, వి.రెడ్డిపాలెం, కర్లకుంట తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు మోడల్స్ ఈవీఎంలను ఓటర్లకు చూపిస్తూ ఓటు వేసే విధానాన్ని తెలియచేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రొంపిచర్లలో నిర్వహించిన ప్రచారంలో ఆ గ్రామ నాయకులు చపారపు గోపాల్‌రెడ్డి, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, పడాల రమణారెడ్డి, కల్లి వెంకటరెడ్డి, కల్లి పిచ్చిరెడ్డితో పాటు పలువురు గ్రామ నాయకులు పాల్గొనగా కర్లకుంట గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎంపీపీ మంగమ్మ ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.



రొంపిచర్లలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



కర్లకుంటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ మంగమ్మ

రొంపిచర్లలో ఈదురు గాలులు

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు వీచాయి. అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొద్దిపాటి వర్షపు జల్లులు పడ్డాయి. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై చల్లని వాతావరణం నెలకొనడంతో గ్రీష్మతాపానికి తల్లడిల్లుతున్న మండల ప్రజలకు ఉపశమనం కలిగింది.

అండగా నిల్చిన హోంగార్డులు అభినందనీయులు

- మృతి చెందిన ముగ్గురు హోంగార్డు కుటుంబ సభ్యులకు రూ.15 లక్షలు సహాయం
- పోలీసు కార్యాలయంలో సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

నరసరావుపేట: అనారోగ్యంతో మృతిచెందిన హోంగార్డుల కుటుంబాలకు తోటి సహోద్యోగులు ఒక్కరోజు వేతనం చొప్పున ముగ్గురికి మూడు రోజుల వేతనాన్ని అందించిన జిల్లా హోంగార్డులు అభినందనీయులని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అనారోగ్యంతో పాటు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.15 లక్షల చెక్కులు అందజేశారు. స్థానిక ఫైర్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గతేడాది జూలై నాల్గవ తేదీన వై.మాధవరావు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. అతని భార్య లక్ష్మీప్రసన్నకు చెక్కు అందజేశారు. దుర్గి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గతేడాది ఆగస్టు 31న అనారోగ్యంతో హోంగార్డు ఎస్.రంగారావు మృతి చెందాడు. అతని భార్య గాయత్రికి చెక్కు అందచేశారు. వినుకొండ టౌన్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గతేడాది ఆగస్టు 19న రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన డి.కోదానయ్య కుమారుడు మస్తాన్ వలికి చెక్కు అందజేశారు. హోంగార్డు ఆర్ఐ ఎస్.కృష్ణ పాల్గొన్నారు.

ఒకటవ నంబరుపై ఓటేసి మద్దతు పలకండి

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను కోరిన ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్

నరసరావుపేట: చిలకలూరిపేట నియోజకవర్గం గణపవరం జిల్లా ప్రాథమిక పాఠశాలలో ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొనేవారందరూ హాజరై వైఎస్సార్‌సీపీ పార్లమెంటుగా పోటీచేస్తున్న తనకు ఒకటవ నంబరుపై ఓటేసి మద్దతు పలకాలని ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈనెల ఐదున జరిగిన పొరపాటు వలన ఆరోజు పోలైన ఓట్లను ఇన్వాలిడ్‌గా గుర్తించారన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఎల్.శివశంకర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రీపోలింగ్‌లో ఓటును తిరిగి ఉపయోగించుకునే అవకాశం కల్పించారన్నారు. తప్పనిసరిగా పోలింగ్‌కు హాజరై ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేయాలని ప్రార్థించారు.

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

యడ్లపాడు: భార్య విడాకులు తీసుకుని వెళ్లిందన్న మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోట పంచాయతీ సంత పేట గ్రామానికి చెందిన బోరుగడ్డ జోజప్ప, మరియమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. తల్లిదండ్రులు పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పుడే అనారోగ్యంతో మృతి చెందడంతో బంధువుల ఇంటిలో పెరిగి పెద్దయ్యారు. వీరిలో పెద్దవాడైన నవీన్ (28)కు మూడేళ్ల కిందట ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గొట్టిపాడు గ్రామానికి చెందిన అనూషతో వివాహమైంది. దంపతుల మధ్య చిన్నపాటి వివాదాలు గొడవలకు దారితీసి పెద్దల వరకు వెళ్లి విడిపోయారు. భార్య వెళ్లినప్పటి నుంచి మద్యంకు బానిసై మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యంలో గతనెల 29వ తేదీన ఇంటి వద్దనే మద్యంలో ఎలుకల పెస్టును కలుపుకుని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. నవీన్ సోదరుడు రవీంద్ర ఫిర్యాదు మేరకు ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు తెలిపారు.

పథకాలు కొనసాగాలంటే జగనన్న అధికారంలో ఉండాలి

యడ్లపాడు: మండల కేంద్రమైన యడ్లపాడులో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతోంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను పట్టుకుని, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. ఇవే సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగాలంటే, మరింత అభివృద్ధి రాష్ట్రంలో జరగాలంటే జగనన్న మరోమారు ఆశీర్వదించాలని కోరుతున్నారు. తమ పవిత్రమైన ఓట్లను నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా శంకర్, ఎంపీపీ పిడతల రూనాస్ సాగర్, ఎంపీటీసీ సభ్యుడు కీర్తి ఆదుటి కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి విజయ్ కుమార్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.